ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 15.03.2026 సమయం : 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత ఎన్నికల కమిషన్ ఈ సాయంత్రం 4 గంటలకు నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ ను విడుదల చేయనుంది.

2. ఇరాన్ కు చెందిన ఖర్గ్ దీవిపై అమెరికా దాడుల నేపథ్యంలో ప్రతీకారంగా యుఏఈలోని అమెరికా స్థావరాలపై దాడి చేస్తామని ఇరాన్ ప్రకటన దృష్ట్యా యుఏఈ అప్రమత్తమైంది.

3. 2026 మై భారత్ బడ్జెట్ క్వెస్ట్ లో తొలి దశ విజేతలైన యువత తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు సంభాషిస్తారు.

4. ఆఫ్ఘనిస్తాన్ పై పాకిస్తాన్ దాడుల్లో అనేక మంది పౌరులు ప్రాణాలు కోల్పోవడం పట్ల భారత్ విచారం వ్యక్తం చేస్తూ ...పాకిస్తాన్ వైఖరిని ఖండించింది.

--------------------------

**ECI ASSEMBLY ELECTION ANNOUNCEMENT**

భారత ఎన్నికల కమిషన్ ఈ సాయంత్రం 4 గంటలకు నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ ను విడుదల చేస్తుంది. అస్సాం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరిలలో శాసన సభకు ఎన్నికలు జరగనున్నాయి. 294 మంది సభ్యుల పశ్చిమ బెంగాల్ శాసన సభ కాలం మే 7న, 140 సభ్యుల కేరళం శాసన సభ కాలం మే 23న, 126 సభ్యులు గల అస్సాం శాసన సభ కాలం మే 20న, 234 సభ్యుల బలం

కలిగిన తమిళనాడు శాసన సభ కాల పరిమితి మే 10న ముగియనుండగా, 30 సభ్యుల పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంత శాసన సభ కాలం జూన్ 15న ముగియనుంది.

**NSD**

---------------------------

**US Kharg Island**

ఇరాన్ చమురు ఎగుమతులకు కీలకమైన ఖర్గ్ దీవి పై దాడులను మరింత తీవ్రతరం చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించగా, శుక్రవారం జరిపిన దాడులకు దీటుగా ప్రతీకారం తీర్చుకుంటామని టెహ్రాన్ బదులు చెప్పింది.. ఖర్గ్ దీవిని సమూలంగా నాశనం చేసినప్పటికీ సరదాగా మరి కొన్ని దాడులను జరిపే అవకాశం లేకపోలేదని ట్రంప్ ఒక అమెరికన్ వార్తా చానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇరాన్ సంధి చేసుకునేందుకు దిగివచ్చినా, ప్రస్తుతానికి షరతులు తమకు సంతృప్తి కలిగించే స్థాయిలో లేవని వ్యాఖ్యానించారు... పెరుగుతున్న ఇంధన ధరల గురించిన ప్రశ్నకు జవాబిస్తూ ప్రపంచంలో పెట్రోల్, సహజవాయువులు సమృద్ధిగా ఉన్నాయని, వాటి సరఫరాలో ఎదురైన అడ్డంకులు త్వరలో తొలగిపోతాయని ధీమా వ్యక్తం చేశారు.

మరోవైపు హార్ముజ్ జలసంధి వద్దకు తమ దేశాల వాణిజ్య నౌకలను పంపి సముద్రమార్గాన్ని అడ్డుకోవాలన్న ఇరాన్ ప్రయత్నాన్ని వమ్ము చేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా, ఫ్రాన్స్, జపాన్, దక్షిణ కొరియా, బ్రిటన్ సహా పలు దేశాలకు విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 28న ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ సంయుక్త దాడులు ప్రారంభించి రెండు వారాలు గడిచాయి, ప్రతిగా ఇరాన్ చేపట్టిన దాడులు ప్రస్తుతం మొత్తం గల్ఫ్ ప్రాంతం మొత్తానికీ విస్తరిస్తున్నాయి.

**NSD**

---------------------------

**UAE - IRAN**

ఇరాన్ ఖర్గ్ దీవిపై అమెరికా దాడి నేపథ్యంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో హై అలర్ట్ పరిస్థితులు తీవ్రతరం అవడంతో భద్రతా పరమైన చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు.

తాము కేవలం ఖర్గ్ లోని సైనిక కేంద్రాలను ధ్వంసం చేశామని చమురు నిక్షేపాలపై దాడి చేయలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలియజేశారు. కాగా ఖర్గ్ దాడులకు ప్రతీకారంగా యుఏఈ లో అమెరికా అధీనంలోని ఓడరేవులు, డాక్ లు ఇతర ప్రాంతాల పై తాము దాడులు చేసే అవకాశం ఉన్నందున స్థానికులు అక్కడి నుంచి తరలివెళ్లిపోవాలని ఇరాన్ హెచ్చరికలు జారీ చేయడంతో యుఏఈ అప్రమత్తమైంది. యుద్ధ భయం నేపథ్యంలో పౌరులు మిలిటరీకి సంబంధించిన ఎటువంటి వీడియోలు తీయరాదని పౌరులకు విజ్ఞప్తి చేసింది. కాగా గల్ఫ్ దేశాలపై దాడులు ఆపాలని తన మిత్రదేశం ఇరాన్ ను పాలస్తీనా అర్మ్డ్ గ్రూప్ హమాస్ కోరింది. పొరుగు దేశాలను లక్ష్యంగా చేసుకోవద్దని ఇరాన్ సోదరులను కోరుతున్నామని ఒక ప్రకటనలో పేర్కొంది.

**NSD**

---------------------------

**Aragchi - Hormuz**

అంతర్జాతీయ నౌకా వాణిజ్యానికి కీలకైన హోర్మూజ్ జలసంధి ద్వారా అనేక దేశాల నౌకల రాకపోకలు కొనసాగుతూనే ఉన్నాయని, కేవలం అమెరికా, ఇజ్రాయిల్ నౌకలను అనుమతించడం లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వెల్లడించారు.

**S/B – ARAGCHI**

ఇదే అంశంపై ఇరాన్ దేశ సీనియర్ సైనికాధికారి అలీరెజా తంగ్‌సిరి మాట్లాడుతూ హోర్మూజ్ జలసంధి ఇరాన్ అదుపులోనే ఉందని, ఆయిల్ ట్యాంకర్లను సురక్షితంగా దాటించడంలో సహాయపడుతున్నామన్న అమెరికా వాదన నిరాధారమైందని తేల్చి చెప్పింది. అదేవిధంగా హోర్మూజ్ సముద్ర మార్గం ఇరాన్ దిగ్బంధనంలో ఉందనీ ఇరాన్ నావికాదళాన్ని ధ్వంసం చేశామన్న అమెరికా వాదనలు కూడా సత్యదూరాలని, సముద్ర మార్గం కేవలం తమ ఆధీనంలో ఉందని చెప్పారు.

**NSD**

---------------------------

**CBSE- EXAM CANCEL**

పశ్చిమాసియా ప్రాంతంలో సీబీఎస్ఈ 12వ తరగతి విద్యార్థుల వాయిదా వేసిన పరీక్షలు సహా అన్నింటిని రద్దు చేశామని బోర్డు ప్రకటించింది. ఈ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతకు సంబంధించి త్వరలో ప్రకటన జారీ చేస్తామని సీబీఎస్ఈ చెప్పింది.

**NSD**

---------------------

**PM - MY BHARAT BUDGET QUEST**

2026 మై భారత్ బడ్జెట్ క్వెస్ట్ లో తొలి దశ విజేతలైన యువజనులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంభాషిస్తారు. యువత కేంద్ర బడ్జెట్ కు సంబంధించిన అంశాలు, వికసిత్ భారత్ గురించిన తమ అభిప్రాయాలను పంచుకునే అకాశాన్ని ఈ కార్యక్రమం కల్పిస్తుంది. ప్రభుత్వ పాలన, ఆర్థిక ప్రణాళికల గురించి యువశక్తికి అవగాహన కల్పించాలన్న ఉద్దేశం, అమృత్ పీడీ ఆత్మ నిర్భర్ వికసిత్ భారత్ 2047 దీర్ఘకాలిక లక్ష్యంలో పాలుపంచుకునే అవకాశాన్ని యువతకు అందించాలన్న ఉద్దేశాలతో మై భారత్ బడ్జెట్ క్వెస్ట్ ఏర్పాటైంది.

**NSD**

--------------------------

**MEA - PAK AFGHAN**

ఆఫ్ఘనిస్తాన్ పై పాకిస్తాన్ జరిపిన వైమానిక దాడులను భారత్ ఖండించింది. దాడుల్లో పలువురు పౌరులు ప్రాణాలు కోల్పోవడమే కాక పౌర ఆవాసాలకు వ్యవస్థలకు నష్టం వాటిల్లిందని, ఆఫ్ఘనిస్తాన్ సార్వభౌమత్వాన్ని తృణీకరించాలన్న పాకిస్తాన్ దుందుడుకు చర్యను తాము ఖండిస్తున్నామని విదేశీ వ్యవహారాల ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ సోషల్ మీడియా పోస్టు ద్వారా వెల్లడించారు. ఆఫ్ఘనిస్తాన్ సార్వభౌమత్వాన్ని భారత్ గౌరవిస్తుందని జైశ్వాల్ స్పష్టం చేశారు.

**NSD**

--------------------------

**Farooq Abdullah - firing - probe**

జమ్మూ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా పై కాల్పుల యత్నం ఘటనను పరిశోధించేందుకు జమ్మూ కాశ్మీర్ పోలీస్ "స్పెషల్

ఇన్వెస్టిగేషన్ టీం - సిట్" ను ఏర్పాటు చేసింది. నియమిత కాలంలో పరిశోధన పూర్తి చేసి నివేదికను అందించాలని ఈ బృందాన్ని ఆదేశించారు.మార్చి 11న జమ్ములో ఒక పెళ్లి వేడుకకు హాజరైన సందర్భంలో ఆయనపై కాల్పులు జరిపేందుకు ఆగంతకులు ప్రయత్నించారు.

**NSD**

**---------------------------**

**BCCI Naman awards**

ఈరోజు న్యూఢిల్లీలో ఏర్పాటైన 2026 నమన్ అవార్డుల కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా - బీసీసీఐ భారత క్రికెట్ స్టార్లను, క్రీడకు గొప్ప సహకారాన్నందించిన వ్యక్తులను సంస్థలను సన్మానిస్తుంది. ఈ ఏటి కార్యక్రమంలో భాగంగా క్రికెట్ కు అపురూపమైన సేవలందించినందుకు గానూ దిగ్గజ క్రీడాకారులు రోజర్ బిన్నీ, రాహుల్ ద్రావిడ్ లను, సంస్థ అందించే అత్యున్నత పురస్కారమైన సీకే నాయుడు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డ్ తో సన్మానించనుంది. మహిళా క్రికెట్ కు విశిష్ట సేవలందించిన మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ను జీవిత సాఫల్య పురస్కారంతో గౌరవించనుంది.

**NSD**

**---------------------------**

**World Para athletics**

దేశ రాజధాని న్యూఢిల్లీ జవహర్లాల్ స్టేడియం వేదికగా నిన్న ముగిసిన 2026-ప్రపంచ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రీ న్యూఢిల్లీ ఈవెంట్ లో మన దేశ క్రీడాకారులు అద్భుతమైన ప్రతిభా పాటవాలు ప్రదర్శించి 208 మెడల్స్ తో దేశాన్ని అగ్రస్థానంలో నిలిపారు. 8 దేశాలకు చెందిన 257 క్రీడాకారులు పాల్గొన్న ఈ ఈవెంట్ లో భారత్ అనేక అంశాల్లో స్వర్ణ, రజత కాంస్య పతకాలు మూడింటిని దక్కించుకుని పోడియం స్వీప్ సాధించింది. 75 బంగారు, 69 వెండి, 64 కాంస్య పతకాలతో భారత్ తొలి స్థానంలో, 35 పతకాలతో రష్యా రెండవ స్థానంలో, 3 మెడల్స్ తో బోస్నియా హర్జగోవినా మూడో స్థానంలోనూ నిలిచాయి.

**NSD**

**---------------------------**

**IMD WEATHER**

ఢిల్లీ, హర్యానా, ఛండీఘడ్, తూర్పు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్ము కశ్మీర్, లద్దాక్ లలో ఈ రోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, వడగళ్ల వాన పడవచ్చంటూ భారత వాతావరణ శాఖ ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘులయలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురియవచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. బీహార్, ఛత్తీస్ ఘుడ్, తూర్పు మధ్యప్రదేశ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, పశ్చిమ రాజస్తాన్ లలో ఈదురుగాలులు ఉరుములతో కూడిన జల్లులు కురుయవచ్చని ఐఎండీ తెలియజేసింది.

**NSD**

---------------------------

**HUDCO - UIWIN**

అర్బన్ ఇన్వెస్ట్ విండో (UiWIN) పై మొదటి రెండు రోజుల ప్రాంతీయ వర్క్ షాప్‌ను విశాఖపట్నంలో హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (HUDCO) ఈరోజు ప్రారంభిస్తుంది. గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని నవరత్న NBFC అయిన HUDCO, 2025 నవంబర్‌లో UiWIN ను ప్రారంభించింది. పట్టణ స్థానిక సంస్థలు, అనువైన నగరాలు, పెట్టుబడికి సిద్ధంగా ఉన్న పట్టణ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను అభివృద్ధి చేయడంలో మద్దతునిచ్చేందుకు సంస్థాగత యంత్రాంగంగా UiWIN రూపకల్పన జరిగింది. ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యే ఈ కార్యక్రమానికి హడ్కో, నీతి ఆయోగ్, నాబ్‌ఫిడ్, ఎన్ఐఐఎఫ్, ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల సీనియర్ ప్రతినిధులు పాల్గొని పట్టణ మౌలిక సదుపాయాల ఫైనాన్సింగ్, ప్రాజెక్టు నిర్మాణం, నగరాలకు పెట్టుబడి అవకాశాలపై తమ అభిప్రాయాలను పంచుకుంటారు.

**NSD**

---------------------------

**PIB fact check**

ఒక భారతీయ ఆయిల్ ట్యాంకర్ పై ఇరాన్ దాడి చేసిందంటూ సోషల్ మీడియాలో కనబడుతున్న వీడియో అవాస్తవాలను చూపుతోందని, అది కృత్రిమ మేధ ద్వారా సృష్టించిన వీడియో అని పత్రికా సమాచార కార్యాలయం PIB స్పష్టం చేసింది. సంచలన అంశాలతో కూడిన కంటెంట్ ను ఫార్వర్డ్ చేసే ముందు అధికార, విశ్వసనీయ సైట్ల నుంచి నిజానిజాలు నిర్ధారించుకోవాలని ప్రజలకు సూచించింది.

**NSD**

**--------------------------**

**TRIPTI DP-I 15.03.2026**

**ECI ASSEMBLY ELECTION ANNOUNCEMENT**

Election Commission will today announce the schedule of the upcoming Assembly Elections in four states and one Union Territory at 4 PM. Assembly polls are to be held in Assam, West Bengal, Tamil Nadu, Kerala and Puducherry. The term of the 294 member Legislative Assembly of West Bengal ends on 7th May, the term of 126 member Legislative Assembly of Assam ends on 20th May and the term of 140 member Kerala Assembly expires on 23rd May. While the term of 234 Member Assembly in Tamil Nadu ends on 10th May and in Puducherry, the term of 30 Member Assembly expires on 15th June.

**<><>ANAND/SAMARTH/1123**

**SHUKLA:: AARTI MP-II 15.03.2026**

**UAE - IRAN**

The United Arab Emirates remains on heightened security alert as tensions escalate across West Asia following United States strikes on Kharg Island, Iran’s main crude export hub in the Persian Gulf. U.S. President Donald Trump said American forces destroyed several military targets on the island but did not strike the oil export infrastructure. Iranian authorities have not yet released a detailed assessment of the damage, though the island remains a critical centre for Iran’s oil exports and the wider economy.

Voice cast

***The United Arab Emirates remains on heightened security alert after Iran issued a warning to residents to avoid areas near ports, docks and locations linked to United States military activity. The warning was issued by Iran's Khatam al-Anbiya Central Headquarters, which said such locations could be considered legitimate targets in response to ongoing U.S. military operations. Authorities in the UAE have not reported any immediate attack following the statement, but air defence systems remain active as a precaution across parts of the country.***

***Meanwhile, debris from a recent aerial interception struck the façade of a building in Dubai, causing limited damage but no injuries in that particular incident. Officials say the country continues to maintain a high level of defence readiness as tensions remain elevated across West Asia.***

***The development comes after Iran's Islamic Revolutionary Guard Corps warned that U.S. interests in the UAE, including ports, docks and military facilities, had become targets following American strikes on Kharg Island.Regional tensions are also affecting maritime traffic through the Strait of Hormuz, a vital corridor for global energy supplies. Iranian officials confirmed that two Indian-flagged LPG carriers were allowed to transit the waterway earlier in the day, even as most shipping activity remains restricted amid the ongoing crisis.***

***Authorities in the United Arab Emirates say the country remains prepared to respond to any security threat. Officials are urging residents to avoid areas near ports, military facilities and security installations unless necessary, and to follow guidance issued through official government channels. Residents have also been reminded not to film or share videos of air defence activity or interception sites on social media, warning that such footage could compromise national security operations.Vinod Kumar, Dubai,***

**VINOD KUMAR, DUBAI, MAIL, 0648**

**SHUKLA::ANJALI MP-I 15.3.2026**

**HUDCO - UIWIN**

The first two-day regional workshop on the Urban Invest Window (UiWIN) will be conducted by Housing and Urban Development Corporation Ltd. (HUDCO) in Visakhapatnam, starting today. HUDCO, a Navratna NBFC under the Ministry of Housing and Urban Affairs, launched UiWIN in November 2025 as an institutional mechanism to support Urban Local Bodies (ULBs) and cities in developing bankable and investment-ready urban infrastructure projects. The workshop aims to create awareness about UiWIN as a structured single-window platform to strengthen project preparation, financial structuring, asset monetisation and access to capital markets for urban development. Around 100 to 150 Municipal Commissioners and senior officials from Andhra Pradesh, Telangana, Karnataka, Tamil Nadu and Kerala are expected to participate. The deliberations will focus on building a pipeline of future-ready urban infrastructure projects and facilitating effective utilisation of resources such as the Urban Challenge Fund and grants available under the 16th Finance Commission.

Andhra Pradesh Minister for Municipal Administration and Urban Development P. Narayana will attend as the chief guest. Senior representatives from HUDCO, NITI Aayog, NABFID, NIIF, the World Bank and the Asian Development Bank will take part and share their perspectives on urban infrastructure financing, project structuring and investment opportunities for cities.

**ALLU MURALI, VIJAYWADA, MAIL, 0735**

**PM - MY BHARAT BUDGET QUEST**

Prime Minister Narendra Modi will interact with State and Union Territory-level winners of MY Bharat Budget Quest 2026 beginning today. This initiative encourages youth to discuss the Union Budget and share their perspectives on building a *Viksit Bharat* or Developed India. The event focuses on engaging young minds, or *Yuva Shakti*, in participatory governance and economic planning. The move is also aimed at strengthening the role of *Amrit Peedhi* or young generation in shaping policy and contributing to an *Atmanirbhar Viksit Bharat* by 2047. The MY Bharat Budget Quest 2026 received a massive response, with over 12 lakh young participants and 47,000 essays submitted. The Union Budget 2026

has been widely recognised as a Yuva Shakti-driven Budget, placing strong emphasis on empowering India’s youth through investments in education, skilling, entrepreneurship, innovation, and opportunities for future-ready growth. In this context, MY Bharat Budget Quest 2026 organised on MY Bharat platform has emerged as a unique initiative that brings the Union Budget closer to the youth of the country, enabling them to understand its priorities, reflect on its vision, and actively contribute ideas for India’s development journey.

## BCCI-NAMAN AWARDS

The Board of Control for Cricket in India (BCCI) will celebrate the achievements of Indian cricket stars and contributors at the prestigious Naman Awards 2026, scheduled to take place in New Delhi today. At this year’s ceremony, cricket legends Roger Binny and Rahul Dravid will receive the Col. C. K. Nayudu Lifetime Achievement Award, the highest honour given by the BCCI for exceptional service to Indian cricket. Meanwhile, former India women’s captain Mithali Raj will be honoured with the BCCI Lifetime Achievement Award for Women in recognition of her remarkable impact on women’s cricket. Apart from lifetime honours, the Naman Awards will recognise outstanding performances during the 2024-25 cricket season. India’s Test and ODI captain Shubman Gill will receive the Polly Umrigar Award for Best International Cricketer (Men) for the second time, while Smriti Mandhana will win the Best International Cricketer (Women) award for the fifth time in her career. In domestic cricket, Mumbai’s Ira Jadhav will receive the Jagmohan Dalmiya Trophy for Best Woman Cricketer (Domestic) after an impressive season. Shafali Verma will be honoured as the Best Woman Cricketer in Senior Domestic One-Day tournaments.

## MEA - PAK AFGHAN

India has condemned the air strikes by Pakistan in Afghanistan's territory, leading to the death of several civilians and destruction of civilian infrastructure. In a social media post, Ministry of External Affairs spokesperson Randhir Jaiswal said that this is yet another act of aggression by a Pakistani establishment that remains hostile to the idea of a sovereign

Afghanistan. He said, India reiterates that Afghanistan's sovereignty and territorial integrity should be fully respected.

**SHUKLA MP-II 15.03.2026**

**ARAGHCHI - STRAIT OF HORMUZ**

Iran’s Foreign Minister Abbas Araghchi has said that the strategically vital Strait of Hormuz remains operational for international shipping, but vessels linked to the United States and Israel are not permitted to pass through the waterway. His remarks come amid escalating tensions in the region following recent military developments. In an interview with American Cable News Channel, Araghchi said the maritime passage has not been entirely shut down. The claim from the Iranian minister comes even as hundreds of ships, including many Indian vessels, remain stranded in the narrow sea lane between the Persian Gulf and the Gulf of Oman. He emphasised that other nations remain free to navigate the passage. The minister also suggested that some shipping companies are choosing to avoid the area due to safety concerns rather than an outright blockade. He maintained that several tankers and cargo ships are still moving through the strait despite the heightened tensions.

**CB/NET/0416**

**SHUKLA MP-II 15.03.2026**

**US - KHARG ISLAND**

US President Donald Trump has said that the United States may carry out more strikes on Iran's Kharg Island, critical hub for Iranian oil exports, even as Tehran has vowed retaliation in response to Friday's attack. In an interview to American News channel, Trump said, while Tehran appears ready to make a deal to end the conflict, the terms are not good enough yet. He said US strikes had totally demolished most of Kharg Island. He added that US may hit Iran's Kharg Island a few more times just for fun. Trump also shrugged off fears about rising oil prices. He said there is so much oil and gas out there, but it is being clogged up a little bit. He said it

will be unclogged very soon.

**AISHWARYA/NET/0710**

**GAURAV EP-I**
**14.03.2026**
**PIB FACT CHECK**

The government has refuted a video circulating on social media, which claims that Iran has launched a heavy strike on an Indian oil tanker. The Fact Check Unit of the Press Information Bureau (PIB) informed that the video is fake and AI-generated. PIB has urged citizens not to fall for any such misleading content and to verify the information from credible sources before trusting and sharing it. It has also advised people to report any suspicious content to the contact no +91 8799711259 or email address factcheck@pib.gov.in.

**<><>BHANU/ROHAN/1711 HRS**

**SHUKLA MP-I 15.3.2026**
**REV. IMD WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange alert for thunderstorm accompanied by hailstorm over Delhi, Haryana, Chandigarh, Uttarakhand, East Uttar Pradesh, Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh and Punjab today. Met Department also predicted heavy rainfall likely at isolated places over Arunachal Pradesh, Assam and Meghalaya for the day. The weather agency has further forecast thunderstorm accompanied with lightning and gusty winds at isolated places over Bihar, Chhattisgarh, East Madhya Pradesh, Jharkhand, West Bengal, Sikkim and West Rajasthan for today.

**ADITYA/0733**

**TRIPTI DP-I**
**15.3.2026**

**CBSE- EXAM CANCEL**

The Central Board of Secondary Education (CBSE) has cancelled the Class 12 examinations scheduled to take place from tomorrow till the 10th of next month in the West Asian Region. The board also said that examinations dated from the first to the ninth of this month, which were earlier postponed, shall also stand cancelled. It added that the mode of result declaration for Class 12 candidates in the West Asian Region will be notified separately in due course.

**<><>BHANU/ADITYA/1045**

**GAURAV EP-II 14-03-26**

**WORLD PARA ATHLETICS**

India finished on top of the medal standings at the World Para Athletics Grand Prix 2026 New Delhi leg, securing 208 medals as the three-day competition concluded at the Jawaharlal Nehru Stadium yesterday.

The host nation won 75 gold, 69 silver and 64 bronze medals. Russia finished second with 35 medals, while Bosnia and Herzegovina placed third with three.

India's double Paralympic bronze medallist Preeti Pal won her second gold of the meet in the women’s 200m T35-T37, yesterday. India also secured podium sweeps in several events, including the men’s shot put F57 where Shubham Juyal took gold with a 14.45-metre throw. In the men’s 200 meter T37-T44, Rakeshbhai Bhatt clocked 25.20 seconds to lead an all-Indian podium, while Manojkumar Sabapathi won gold in the men’s 800 meter T53-T54. The event featured 257 athletes from eight countries. Earlier in the meet, Paralympic champions Sumit Antil and Praveen Kumar also secured gold medals. The New Delhi leg was the second stop of the 13th Grand Prix season, offering key international classification opportunities ahead of the 2026 World Para Athletics Championships and the 2028 Los Angeles Paralympics.

**JPG/NET/1830HRS**